ఎక్కు ekku, *s.* A bow string. 2. A hiccough. ఎక్కుదించు ekkudintsu, *v. a.* To unbend a bow. ఎక్కుపెట్టు ekkubeṭṭu, To bend a bow.

ఎక్కుడు ekkuḍu, *adj.* Noble; chief, great. 2 Exorbitant. *s.* An ascent. 2. Greatness. ఎక్కుడుదిగుడు ekkuḍudiguḍu, *s.* Ascent and descent; unevenness of ground. *adj.* Unlevel.

ఎక్కుడుమెకము ekkuḍumekamu, *s.* An elephant.

ఎక్కులుపెట్టు ekkulubeṭṭu, *v. a.* To excite; to instigate. 2. To provoke.

ఎక్కువ, ఎక్కుపు ekkuva, ekkuvu, *s.* Eminence, superiority. 2. Excess, exaggeration. 3. Any thing extraordinary. *adj.* More. 2. High, eminent, superior. 3. Excessive, exaggerated, superfluous. 4. Extraordinary, remarkable. 5. Excellent, noble. 6. Valuable. ఎక్కువతక్కువ ekkuva takkuva, More or less. ఎక్కువవాడు ekkuvavāḍu, An eminent or extraordinary man.

ఎగ ega, *adv.* Above, up, upwards. It is opposed to దిగ diga, below. ఎగగొట్టు egagoṭṭu, *v. a.* To toss up. 2. To deny. 3. To disregard what another says. 4. To turn another's words into ridicule. 5. To refute. ఎగజేపు egajépu, *v. a.* To draw up or retain one's milk; as ఆవుపాలెగజేసెను ávupálegajépenu, The cow retained her milk. *s.* The act of retaining one's milk.

ఎగయు egayu, *v. n. vide.* ఎగియు egiyu.

ఎగసన, ఎగసాన egasana, egasána, *adv.* Above, up, on high. ఎగసనదోయు egasanadóyu, To lift up. 2. To push in. 3. To pull out, and dress the wick of a lamp.

ఎగియు egiyu, *v. n.* To fly 2. To rise in the air; to rise upwards. 3. To fly at another, in order to attack him.

ఎగుడుదిగుడు eguḍudiguḍu, *s.* or *adj. vide* ఎక్కుడుదిగుడు ekkuḍudiguḍu, Under the head of ఎక్కుడు ekkuḍu.

ఎగుమతి egumati, *s.* Exportation, shipment. ఎగుమతిదిగుమతి egumati-digumati, Exportation and importation.

ఎగురు eguru, *v. n. vide* ఎగియు egiyu, For ఎగిరిపోవు egiripóvu, *vide* ఎగిసిపోవు egisipóvu, And for ఎగిరిపడు egiripaḍu, *vide* ఎగిసిపడు egisipaḍu, Both under ఎగియు egiyu, For ఎగరగొట్టు egaragoṭṭu, *vide* ఎగగొట్టు egagoṭṭu, Under ఎగ-ఎగరవేయు ega-egaravéyu, To toss or throw up in the air.

ఎగువ eguva, *s.* The top ; the upper part of any thing.

ఎగువ eguva, *adv.* Above, up, on high.

ఎగ్గు eggu, *s.* Shame, disgrace. 2. Reproach, blame. 3. Injury, mischief, evil.

ఎచట etsaṭa, *adv.* Where ? in which place ? It is the interrogative of అచట atsaṭa, and ఇచట itsaṭa, q. v.

ఎచ్చరించు etstsarintsu, *v. a.* To hint ; to mention imperfectly ; to bring to mind by a slight mention ; to put one in mind of any thing. 2. To forewarn ; to caution. ఎచ్చరించుకొను etstsarintsukonu, *v.* Comp. To challenge, as guards do ; to give a caution.

ఎచ్చరిక etstsarika, *s.* A hint, the act of mentioning slightly, intimation. 2. Caution, circumspection, vigilance, precaution. ఎచ్చరికపడు etstsarikapaḍu, To be cautious ; to be aware of. ఎచ్చరికచేయు etstsarikachéyu, To caution or warn. ఎచ్చరికతప్పు etstsarikatappu, To be careless, inattentive ; to be off one's guard.

ఎచ్చు etstsu, *v. n. vide* హెచ్చు hetstsu.

ఎచ్చోట, ఎచ్చో, ఎచ్చోట etstsoṭa, etstsó, etstsóṭa, *adv.* Where ; at which place. It is the interrogative of అచ్చో atstsó, and ఇచ్చోట itstsóṭa, q. v.

ఎట eṭa, *adv.* Where? in what place ? It is the interrogative of అట aṭa, and ఇట iṭa, q. v.

ఎటు eṭu, particle. Where ? 2. What ? 3. How. It is the interrogative of అటు aṭu, and ఇటు iṭu, q. v. ఎటువంటి, ఎటువంటి eṭuvanṭi, eshuvanṭi, What like ? what sort ?

ఎటులు eṭulu, *adv. vide* ఎట్లా eṭlá.

ఎట్టకేని eṭṭakéni, *adv.* With difficulty.

ఎట్టకేలకు eṭṭakélaku, *adv.* For a long time, for a great while,

ఎట్టయెదురు eṭṭayeduru, *s.* The very front, the point directly opposite.

ఎట్టి eṭṭi, *adj. pro.* What like ? What kind ? It is the interrogative of అట్టి aṭṭi, And ఇట్టి iṭṭi, q. v.

ఎట్లా, ఎట్లాగు, ఎట్లు eṭlá, eṭlágu, eṭlu, *adv.* How? In what manner? In what state or way? It is the interrogative of అట్లా aṭlá, And ఇట్లా iṭlá, q. v. ఎట్లాగైనా, ఎట్లాసైనా eṭlágainá. eṭlánainá, In any manner whatever; by any means; any how.

ఎడ eḍa, *s.* Place, space. 2. Medium, interval. 3. A distance. 4. Time. ఆయెడ áyeḍa, That time. ఎడయెడంగా eḍayeḍangá, Separately.

ఎడద eḍada, *s.* Inner thought; secret opinion; real sentiment.

ఎడపక eḍapaka, *adv,* This is the negative verbal participle of ఎడపు eḍapu, The causal form of ఎడయు eḍayu, To separate, it signifies literally, without causing to separate, but in common use is equivalent to continually without interruption, incessantly, always.

ఎడము eḍama, *adj.* The left. ఎడము కేలు, ఎడమచెయ్యి eḍama kélu, eḍamacheyyi, The left hand.

ఎడము eḍamu, *s.* Space, spot, room. 2. Cause, ground, foundation. 3. Opportunity, occasion. 4. Means. ఎడమిచ్చు eḍamitstsu, To give an opportunity.

ఎడయు eḍayu, *v. a.* To separate *v. n.* To be broken, separated or disunited. ఎడపు eḍapu, *v.* caus. To cause to separate. *v. a.* To break, separate or disunite. *vide* ఎడపక eḍapaka.

ఎడరు eḍaru, *s.* An interval. 2. An opportunity.

ఎడలు eḍalu, *v. n.* To go.

ఎడారి eḍári, *s.* A desert or wilderness.

ఎడు eḍu, A particle denoting quantity, affixed to words, and corresponding to the English affix full, in such phrases as a handful, a mouthful, &c.

ఎడ్డ eḍḍa, *s. vide.* ఎడద eḍada.

ఎడ్డె eḍḍe, *adj.* Stupid. 2. Obstinate. ఎడ్డెతనము eḍḍetanamu, *s.* Stupidity. 2. Obstinacy.

ఎద్దు eḍlu, *s. plu.* of ఎద్దు eddu, q. v. Bulls, oxen. ఎద్దుకొట్టాము eḍlakoṭṭámu, A stall for bulls or oxen.

ఎతుబరికాడు etubarikáḍu, *s.* A thief; a rogue.

ఎత్తు ettu, *s.* Height. 2. Weight. 3. A burden. 4. A quantity of two vis, or 6¼ pounds. 5. A wreath of flowers. *adj.* High. 2 Heavy. *v. a.* To lift up; to raise. 2. To seize; to take away. 3. To assume. 4. To begin. 5. To obtain or procure. 6. To find out an item in an account. *v. n.* To rise.

ఎత్తికోలు ettikólu, *s.* Endeavour, exertion.

ఎత్తుగడ ettugaḍa, *s.* A project; a contrivance. 2. An endeavour or attempt.

ఎత్తుగడ్డలు ettugaḍḍalu, *s.* The two clods of earth forming a fire place or hearth.

ఎద eda, *s.* The mind. 2. The breast. 3. The heart. ఎదానవేయు edánavéyu, *v. a.* To take any thing unlawfully or unjustly.

ఎదగు edagu, *v. n.* To grow; to vegetate; to increase in stature. ఎదిగినపదుచు ediginapaḍutsu, A girl who is marriageable.

ఎదావు edávu, *s.* A cow ready for the bull.

ఎదురు eduru, *s.* The front, that which is opposite. 2. Presence. 3. A parallel or comparison.

ఎద్దడి eddaḍi, *s.* Poverty, indigence. 2. Scarcity.

ఎద్దు eddu, *s.* An ox, or bullock. 2. A bull. ఎద్దుబళువు eddubaḷuvu, A bullock load. ఎద్దువాడు edduvádu, A bullock-driver, or owner. To geld a bull.

ఎన ena, *adj.* Equal.

ఎనప enapa, *adj. vide* ఎనుము enumu,

ఎనభై enabhai, *adj.* Eighty.

ఎనమండ్రు enamanḍru, *s. plu.* Eight persons.

ఎనమన్నూఱు enamannúrru, *adj.* Eight hundred.

ఎనయు enayu, *v. n.* To be united, or attached to; to be joined, or mixed. 2. To be on intimate terms of friendship. 3. To be *in coitu.* 4. To be mixed, as ingredients in food. 5. To be of one accord, in music.

ఎనిక enike, *s.* A thread, composed of four single spun-threads united.

ఎనిమిది enimidi, *adj.* Eight.

ఎనియు eniyu, *v. n. vide* ఎనయు enayu.

ఎనుచు, ఎనుపు enutsu, enupu, *v. a.* To mix, or mingle. 2. To stir with a stick, as ingredients in a dish. ఎనుపుడు enupuḍu, The act of mixing, or of stirring as above.

ఎనుపోతు enupótu, *s.* A male buffalo. ఎనుము, ఎనుపెంటి enumu, enupenṭi, A female buffalo. ఎనుప enupa, *adj.* Of, or belonging to, a buffalo, as ఎనుపదూడ enupadúḍa, A buffalo-calf.

ఎనుబది enubadi, *adj.* Numeral. Eighty.

ఎన్నడు ennaḍu, *adv. lit.* What day? When? 2. Always, ever.

ఎన్ని enni, *adj. pro.* Collective, in the neuter gender. How many? It is the interrogative of అన్ని anni, and ఇన్ని inni, q. v.

ఎన్నిక ennika, *s.* The act of counting. 2. A thought. 3. An opinion. 4. Esteem, regard. 5. Conjecture, hope.

ఎన్ను ennu, *s.* The ear of paddy, or of other similar grain.

ఎన్ను ennu, *v. a.* To count, to reckon. 2. To esteem, or regard. 3. To think, believe, or imagine. *vide* ఎంచు entsu.

ఎన్బది enbadi, *adj.* Numeral. Eighty.

ఎపుడు, ఎప్పుడు epudu, eppudu, *adv.* When? At what time.

ఎబ్బెఱికము ebberrikamu, *adj.* Ugly, loathsome, disgusting.

ఎమికె emike, *s. vide* ఎముక emuka.

ఎమిడికలు, ఎమిడికపాములు emidikalu, emidikapámulu, *s.* Worms, *(Teres)* such as are engendered in the human species.

ఎముక, ఎమ్ము emuka, emmu, *s.* A bone. ఎముకలవఱ్ఱు emukalavarrru, A person reduced by disease to mere skin and bone.

ఎమ్మె emme, *s.* Beauty.

ఎర era, *s.* Sorrow, grief. 2. Bait, or prey of any kind; used to catch fish, wild beasts, &c 3. Food.

ఎరియు eriyu, *v. n.* To burn; to be consumed. 2. To grieve. ఎరగలి, ఎరవలి eragali, eravali, *s.* Fire in a forest, or jungle.

ఎరువు eruvu, *s.* A thing lent or borrowed, for temporary use. 2. Manure.

ఎఱ erra, *s.* Redness. 2. Food. *adj.* Red. 2. possible.

ఎఱకలు errakalu, *s. pl.* Wings.

ఎఱగు erragu, *v. a.* To prostrate one's-self; to bow.

ఎఱచి errachi, *s.* Flesh.

ఎఱపరికము erraparrikamu, *s.* Reluctance, disinclination. 2. Aversion, repugnance; disgust. 3. Contempt.

ఎఱమంటలు erramantalu, *s.* A great heat. 2. Inflammation.

ఎఱికె errike, *s. vide* ఎఱుగు errugu.

ఎఱుకలవాడు, ఎఱుకువాడు errukalavádu, errukuvádu, *s. lit.* One who knows. The male of a certain tribe, inhabiting forests and mountains, of which the females are renowned as fortune-tellers. They speak a language different from that used by the people of the plains, and in their habits much resemble the gypsies.

ఎఱుగు errugu, *v. a.* To possess a previous knowledge of. 2. To be acquainted with. 3. To understand, or know. This verb is chiefly used in the aorist.

ఎఱుపు errupu, *s.* Redness.

ఎఱ్ఱ erra, *adj.* Red, 2. Of a fair colour. *s.* A red earth-worm, used as bait. ఎఱ్ఱచీమ errachíma, A red-ant. ఎఱ్ఱనివేలుపు erranivélupu, *lit.* The red deity, the sun. ఎఱ్ఱవుల్లిగడ్డ erravulligadda, Onion, *vide* ఉల్లి ulli.

ఎల ela, *adj.* Tender, delicate. ఎలమావి elamávi, A young mango. ఎలనాగ elanága, A female of a delicate form.

ఎలగోలు elagólu, *s.* The van-guard of an army.

ఎలమి elami, *s.* Joy; pleasure; delight.

ఎలయించు elayintsu, *v. a.* To gladden, or exhilarate. 2. To give.

ఎలిక elike, *s. vide* ఎలుక eluka.

ఎలుంగురాల్పడ elungurálpada, *s.* A low inarticulate expression of joy or grief.

ఎలుక eluka, *s.* A rat. ఎలుకలబోను elu kalabónu, A rat-trap. ఎలుకచెవిపల్లిక elukachevipallika, *lit.* The rat-eared plant. The evolvulus emarginatus.

ఎలుగు elugu, *s.* The human voice. 2. The cry of any animal. 3. Sound. 4. A bear. ఎలుగిచ్చు elugitstsu, To make a noise; to roar, or cry. ఎలుగెత్తు elugettu, To raise the voice. ఎలుగురాయు eluguráyu, To become hoarse.

ఎలుగుగొడ్డు, ఎలుగుమంటి elugugoddu, elugumanti, *s.* A bear.

ఎల్ల ella, *adj.* All. *s.* A limit, or boundary. ఎల్లప్పుడు ellappudu, Always, frequently. ఎల్లరు ellaru, Every one. ఎల్లరాయి ellaráyi, A boundary stone. ఎల్లమెర్పఱచు ellaerparratsu, To fix a boundary. ఎల్లదాటిపోవు elladátipóvu, To transgress a boundary.

ఎల్లి elli, *s.* To-morrow.

ఎల్లిదము ellidamu, *s.* Astonishment, surprise, wonder.

ఎల్లుండి ellundi, *s.* The day after to-morrow.

ఎవ్వడు evvadu, *pro.* Interrogative, masc. Sing. Who? its fem. and neuter form is ఏది édi.

ఎవ్వతె evvate, *pro.* Interrogative, fem. sing. Which woman? *vide* ఏది édi.

ఎవ్వరు evvaru, *pro.* Interrogative, masc. & fem. pl. Who? its neuter form is ఏవి évi.

ఎఱు eshu, *adv.* How? in what manner? in what way? ఎఱువంటి eshuvanti, *adj.* What kind or sort? ఎఱువలె eshuvale, Like what?

ఎసకము esakamu, *s.* Exaggeration.

ఎసగు esagu, *v. n.* To resemble, to agree with.

ఎసరు esaru, *s.* Water, boiled for the purpose of dressing victuals, &c.

ఎసల esala, *s.* A flat earthen vessel.

ఎసలారు esaláru, *v. n.* To be adorned.

ఏ

ఏ é, The eleventh letter of the Telugu alphabet. 2. The indeclinable interrogative pronoun Which? what? as. ఏదినము édinamu, What day?

ఏకట ékaṭa, *s.* Hope, desire, expectation. 2. Intention, design.

ఏకము ékamu, *adj.* One. 2. Alone, single. 3. Solitary. 4. Joined, combined. ఏకముగా ékamugá, *adv.* As one. 2. In a body. 3. Altogether, all at once. 4. Combinedly. 5. Compactly. 6. Singly, alone.

ఏకారు ékáru, *v. n.* To whimper or beg for any thing in a low voice.

ఏకు éku, *v. a.* To defame; to publish another's faults. 2. To clean, pick, or beat cotton. *s.* A roll of cleaned cotton, prepared for the spindle.

ఏగాని égáni, *s.* A Hindoo copper coin, of the value of ten cash.

ఏగు égu, *v. n.* To go. ఏగించు égintsu, *v. Caus.* To cause to go. *vide* ఊరేగు úrégu.

ఏచ étsa, *adj. vide* ఏన-ఏచకంకటిచుక్క ésa-étsakankatitsukka, The twenty first of the lunar mansions. *lit.* The crooked-bed constellation. ఏచమాట étsamáta, Ungrammatical language.

ఏచు étsu, *v. a.* To torment, trouble, annoy, or harass.

ఏటి éti, *adj.* What sort? what kind? This is also the inflection singular of two irregular nouns, viz. ఏఱు érru, A river, and ఏడు édu, A year.

ఏటికపాము étikapámu, *s. vide* ఎమిడికలు emidikalu.

ఏటు étu, *s.* A blow.

ఏట్రింత étrinta, *s.* The small black bird, generally termed the king-crow.

ఏడ éda, *adv.* Where?

ఏడవ édava, Ordinal number. Seventh.

ఏడాకోడము édákódamu, *s.* Contradiction. 2. Opposition. ఏడాకోడముగా édákódamugá, *adv.* Contradictorily.

ఏడాది édádi, *s.* A year.

ఏడికోల édikóla, *s.* The pole or shaft of a plough.

ఏడి édi, phrase. Where is he?

ఏడు édu, *s.* A year. *adj.* numeral. Seven. వాడువీనికంటె యేడాకులు ఎగ

చదివినవాడు vádu vínikante yédákulu ega tsadivinavádu. *lit.* That man has read seven leaves more than this man. That man is seven times worse than this man.

ఏదుగడ édugada, *s.* Protection, refuge. 2. Interest. 3. Quarter in battle.

ఏడుచు édutsu, *v. n.* To cry, to weep. ఏడిపించు édipintsu, *v. . Caus* To cause to cry or weep. ఏడుపు édupu, Weeping.

ఏడూడి édúdi, *s.* A ceremony performed by the Hindoos, for the deceased, after the expiration of one year from his death.

ఏడో édó, Ordinal number. *vide* ఏడవ édava.

ఏడ్తెఱి édterra, *s.* Excess. 2. Perseverance.

ఏతము, ఏతాము étamu, étámu, *s.* An engine, on the principle of the lever, for drawing up water. It is usually termed the *picotah* at Madras. ఏతాముబొక్కెన étámubokkena, The leathern vessel, in which water is thus drawn.

ఏతెంచు étentsu, *v. n.* To come. 2. To arrive.

ఏత్వము étwamu, *s.* The name of the connected vowel ే é.

ఏదాలాబము, ఏదాలాభము édálábamu, édálábhamu, *s.* Inattention. This is a vulgarism for యథాలాభము yadhálábhamu.

ఏది édi, *pro.* Interrogative, sing. Fem. and neuter. Who? Which? ఏదైనా édainá. Any thing. ఏదన్నిలేదు édannílédu, Nothing. ఏదొక édoka, Any.

ఏదు édu, *v. a.* To cherish; to protect.

ఏదు, ఏదుపంది édu, édupandi, *s.* The porcupine. *lit.* The hog which protects itself. ఏదుములు edumullu, A porcupine's quill.

ఏనాదివారు énádiváru, *s. pl.* A cast of savage people, residing in forests.

ఏనాళ్లు énállu, *s.* The usual presents sent by the parents of the bride and bridegroom, respectively, to their son and daughter in law, after the whole ceremonies of the marriage are completed.

ఏని éni, Particle. It is added in the superior dialect to the first forms of the several affirmative tenses, to express condition or contingency. వచ్చెనేని vachchenéni, Suppose he come. వాడుపాము పట్టెనేని vádupámu pattenéni, Suppose he catch the snake.

ఏనిగె énige, *s. vide* ఏనుగు, ఏనిగతొండము énugu, énigetondámu, An elephant's proboscis.

ఏను énu, *adj.* numeral. Five.

ఏను énu, *pro.* This word is frequently used in books for నేను nénu, I.

ఏనుగు énugu, *s.* An elephant. ఏనుగు జెలగ énugujelaga, A cockle. ఏనుగు పల్లేరు énugupalléru, The prickly fruited pedalium. Pedalium murex.

ఏనూఱు énúrru, *adj.* Numeral. Five hundred.

ఏపి épi, *s.* A Dog. It is generally applied to that species used by the Hindoos in hunting.

ఏపు épu, *s.* A great or sudden increase, or augmentation. 2. Ardour, impatience, fury.

ఏపె épe, *pro.* Fem. Honorific. Which female? It is the interrogative of ఆపె ápe, and ఈపె ípe, q. v.

ఏపెచెట్టు épechettu, *s.* The saul tree. Shorea robusta.

ఏబది ébadi, *adj.* Numeral. Fifty.

ఏబిడ, ఏబిడె ébiḍa, ébiḍe, *pro. vide* ఏపె épe.

ఏభ్యము ébhyamu, *s.* Nastiness; filthiness. ఏభ్యరాశి, ఏభ్రాశి ébhyarási, ébhrási, *s.* A nasty, filthy, person. 2. An idiot.

ఏమఱు, ఏమూఱు émarru, émárru, *v. n.* To be surprized. 2. To be deceived. 3. To be without vigilance or attention. ఏమఱించు émarrintsu, *v. a.* To surprize. 2. To deceive. 3. To divert one's thoughts. ఏమఱిపాటు émarripáṭu, Surprize. 2. Inattention, forgetfulness, negligence, inadvertence.

ఏమి émi, *pro.* Interrogative-defective. What? It is used chiefly in the nominative and dative cases, and accasionally with other affixes. ఏమిటికి émiṭiki, For what? Why? Wherefore? ఏమిటి émiṭi, Of what country, cast, or description.

ఏమె éme, *pro.* Interrogative. *vide* ఏపె épe.

ఏయు éyu, *v. a.* To throw. *vide* వేయు véyu.

ఏరాలు érálu, *s.* Joint sisters in law. The relationship which the wives of two brothers bear to each other.

ఏరీ érí, phrase. Where are they?

ఏరు éru, *v. a.* In compos. To attain. *vide* ఈడేరు íḍéru.

ఏరు éru, *s.* A plough, with draught oxen, and the other implements of husbandry.

ఏరుగు érugu, *v. n.* To stool; to void excrement. *s.* Excrement.

ఏరువాక éruváka, *s.* The commencement of cultivation.

ఏర్చు értsu, *v. a.* To burn; to consume.

ఏర్పడు érpaḍu, *v. n.* To be selected. 2. To be separated. 3. To be distinguished. 4. To be established, fixed, or settled. 5. To be arranged, or placed in order. 6. To be prepared, or ready. 7. To assume a shape, form, or appearance.

ఏర్పఱుచు érparrutsu, *v. a.* To choose, or select. 2. To separate, or divide. 3. To distinguish. 4. To establish, fix, or settle. 5. To arrange, or place in order. 6. To keep ready, or prepare. 7. To put into a shape, form, or appearance.

ఏర్పాటు érpáṭu, *s.* A selection. 2. A decision, or rule. 3. A condition, or agreement. ఏర్పాటుచేయు érpáṭuché yu, *vide* ఏర్పఱుచు érparrutsu.

ఏఱు érru, *v. n.* To glean, gather, or pick up. 2. To select, or choose. ఏఱించు érrintsu, *v. caus.* To cause to glean, &c. ఏఱుపిడకలు érrupiḍakalu, Gleaned pieces of dry cowdung, used as fuel.

ఏఱు érru, *s.* A river. This noun is irregular, making the inflexion singular ఏటి éṭi, and the nom. *plu.* ఏళ్లు éḷḷu.

ఏఱువ érruva, *s.* A country.

ఏలలు élalu, *s.* A kind of cry, used by boatmen, or by coolies or lascars, to encourage their labour.

ఏలా élá, *adv.* Why? for what reason? 2. How, in what manner. ఏలాటి, ఏలాగంటి éláṭi, élágaṇṭi, What sort or kind? ఏలాగు élágu, How? In what manner.

ఏలిక élika, *s.* A ram. 2. *vide* ఏలు élu.

ఏలు élu, *v. a.* To govern, rule, or reign. 2. To protect.

ఏలించు élintsu, *v. caus.* To cause to govern, &c.

ఏలిక élika, *s.* A ruler; a king, or queen. ఏలుబడి, ఏల్బడి élubaḍi, élbaḍi, Government. 2. A reign.

ఏళ్నూఱు éḷnúrru, Numeral. Seven hundred.

ఏవము évamu, *s.* Ugliness. 2. Disgust. ఏవగించు évagintsu, *v. a.* To hate.

ఏవే évé, particle, denoting emphasis; as, నేనేవే nénévé, I myself.

ఏస ésa, *adj.* Crooked.

ఏసి ési, particle, Denoting at the rate of; as, ఎనిమిదేసి enimidési, At the rate of eight.

ఐ

ఐ ai, The twelfth letter in the Telugu alphabet, representing the sound of ai as in the word aisle.

ఐంద్రజాలికుడు aindrajálikuḍu, *s.* A juggler.

ఐక్యము aikyamu, *s.* Union. This word is often used to express the union, which the Hindoos believe to take place, after death, of the souls, of the perfect, with the deity.

ఐదు aidu, *adj.* Numeral. *vide* అయిదు ayidu.

ఐదువ, ఐదువరాలు aiduva, aiduvarálu, *s. vide* అయిదువ ayiduva.

ఐరావతము airávatamu, *s.* An orange. 2. *vide* ఐరావణము airávaṇamu.

ఐశ్వర్యము aiśwaryamu, *s.* Prosperity. 2. Riches.

ఒ

ఒ o, The thirteenth letter of the Telugu alphabet, representing the short o.

ఒంకె onke, *s.* A wooden hook, or peg, fixed in a wall.

ఒంజిలి onjili, *s.* Calamity, misfortune. 2. Embarrassment.

ఒంటమి oṇṭami, *s.* Enmity, hatred. *lit.* Disagreement. *vide* ఒంటు oṇṭu.

ఒంటరి oṇṭari, *adj.* Alone. 2. Single. ఒంటరిగత్తె oṇṭarigatte, A single woman. ఒంటరిగాడు oṇṭarigáḍu, A single man. ఒంటరిపాటు oṇṭaripáṭu, *s.* Solitude, loneliness. ఒంటరులు oṇṭarulu, *s. plu.* Foot soldiers; infantry.

ఒంటి oṇṭi, *adj.* Alone. 2. Single. 3. One of a pair or couple. This is also the inflexion of ఒళ్లు oḷḷu, the body. ఒంటికంటిగాము oṇṭikaṇṭigámu, *lit.* The one eyed planet. The planet Venus, the son of Bhrigu. ఒంటికిపోవు oṇṭikipóvu, To go to make water. *lit.* To go alone. ఒంటికొమ్ము దేవర oṇṭikommu dévara, The deity with one tooth, viz. Ganésa. ఒంటిపాటు oṇṭipáṭu, Loneliness, solitude. ఒంటిపోర oṇṭipora, A single fold, or plait.

ఒంటింపు oṇṭimpu, *s.* Convenience. 2. Aid, help. నాకు రూకలు ఒంటింపుకాలేదు náku rúkalu oṇṭimpukálédu, I have no money at hand.

ఒంటియ, ఒంటె oṇṭiya, oṇṭe, *s.* A camel.

ఒంటు oṇṭu, *v. n.* To agree with one's health; to be salubrious.

ఒంట్లు oṇṭlu, *s. plu.* Figures, numerical signs.

ఒండు oṇḍu, *adj.* One. 2. Other. *s.* Alluvial soil, deposited by water, after inundation.

ఒండొరులు oṇḍorulu, *adv.* Reciprocally; mutually.

ఒందిలి oṇḍili, *s. vide* ఒంజిలి oṇjili

ఒందు ondu, *v. a.* To obtain. 2. To possess.

ఒక oka, Numeral. One. 2. Single. This word, in Telugu, expresses the indefinite article A, an.

ఒకండ్రు, ఒకండ్లు okandru, okandlu, *s. plu.* Several. 2. Others. 3. Strangers.

ఒకటి okaṭi, Numeral, One. ఒకటిచేయు okaṭichéyu, *lit.* To make one. To mix, or join together. ఒకటియవు okaṭiyavu, To be combined. ఒకటి లేదు okaṭilédu. Nothing. నేనుచెప్పిన దిఒకటి వాడుచేసినదిఒకటి nénu cheppinadi okaṭi, váḍuchésinadi okaṭi, I told him one thing, and he did another.

ఒకడు okaḍu, *s.* One man; a person. ఒకతె okaṭe, One woman; a female. ఒకరు okaru, *plu.* Applied in an honorific sense, to express any individual, male or female, of respectability.

ఒక్కాణ okkaṇa, *s.* The honorific address in a letter.

ఒక్కాపొద్దు okkaproddu, *s.* A religious fast; eating but one meal, on any religious occasion. ఒక్కాపొద్దుండు okkaproddunḍu, To fast. 2. To eat but one meal.

ఒక్కాణించు okkáṇintsu, *v. a.* To say; to tell; to describe; used in books only.

ఒక్కి okki, *adj.* Lean, thin, emaciated, dried up.

ఒక్కింత okkinta, *adj.* Ever so little, short, or trifling.

ఒక్కు okku, *s.* Any unripe fruit, preserved by drying in the sun.

ఒక్కో okkó, Particle, used in books only, and expressing doubt; as అతడువచ్చునొక్కో aṭaḍuvatstsunokko, He may perhaps come.

ఒగరు ogaru, *s.* An astringent taste. *adj.* Astringent.

ఒగర్చు ogartsu, *v. n.* To breathe hard; to respire with difficulty. ఒగరుపు ogarupu, Difficulty of respiration. Asthma.

ఒగి ogi, *s.* A range, or line.

ఒగుడు oguḍu, *s.* The straw of the great millet, or Holcus saccharatus.

ఒగ్గు oggu, *v. n.* To be ready, or prepared. 2. To yield, to submit.

ఒచ్చెము ochchemu, *s.* Disgrace; dishonor; opprobrium; indignity. 2. Defect

ఒజ్జ odzdza, *s.* A tutor, a teacher, or instructor. 2. A priest.

ఒట్టు oṭṭu, *s.* An oath. 2. A vow. ఒట్టుపెట్టుకొను oṭṭupeṭṭukonu, To take an oath, to swear. 2. To make a vow, or solemn promise. ఒట్టుపెట్టు

ottupettu, To adjure. 2. To impose a vow or solemn promise.

ఒట్టు ottu, *v. n.* To grow dry; to be dried up.

ఒడంబడు odambadu, *v. a.* To agree to; to comply with; to consent. ఒడంబఱ్ఱుచు odambarrutsu, *v. caus.* To prevail upon; to make one agree, or consent. ఒడంబడిక odambadike, An agreement, compact, or treaty. 2. A bond.

ఒడకట్టు odakattu, *v. a.* To strain, to filter.

ఒడగూడు odagúdu, *v. n.* To happen; to chance; to fall out.

ఒడపప్పు odapappu, *s.* A species of pulse, commonly termed green gram.

ఒడ్డె odame, *s.* Wealth, riches. 2. Property.

ఒడయడు odayadu, *s.* A lord, sovereign, king, master, or governor. 2. A possessor.

ఒడలు odalu, *s.* The body. ఒడలుచూపొడయడు odalutsúpodayadu, *lit.* one who has eyes in his body.

ఒడి odi, *s.* The lap. 2. A pouch in front, formed by the mode in which the cloth of a Hindoo is tied. ఒడిగట్టు odigattu, To gird one's loins; to prepare one's self.

ఒడికట్టు odikattu, *s.* Pudendum muliebre.

ఒడికము odikamu, *adj.* Fit, right, proper.

ఒడియు odiyu, *v. a.* To take by force; to snatch. 2. To drop, to drip.

ఒడిశెగడ్డ odisegadda, *s.* A bubo.

ఒడుచు odutsu, *v. a.* To defeat, to overthrow.

ఒడ్డగిలు oddagilu, *v. n.* To incline, or lean on one side.

ఒడ్డణము oddanamu, *s.* The arrangement of troops in various positions; as in a line, in a square, in a circle, &c.

ఒడ్డాణము oddánamu, *s.* A gold or silver zone, worn by Hindoo women.

ఒడ్డారము oddáramu, *s.* Obstinacy. 2. Jealousy.

ఒడ్డీలు oddílu, *s.* Pigeons; doves.

ఒడ్డు oddu, *v. a.* To bet, or lay a wager. 2. To throw, fix, or plant a net. *s.* A bank; the shore. 2. A stake at play. 3. The multiplicand, or sum multiplied, in arithmetic. *adj.* Large, stout, big. ఒడ్డువేసికొనియుండు oddúvésikoniyundu, To lurk, or lie in wait; to lay an ambuscade; to wait for an opportunity. ఒడ్డగుండ్లు oddugundlu, *lit.* Large balls. Rocks fallen from a mountain.

ఒడ్డుకొను oḍḍukonu, *v. a.* To take into one's possession; to snatch. 2. To beg or intreat.

ఒడ్డె oḍḍe, *adj.* Of or belonging to the Orissa country, or to the tribe of tank-diggers, who are supposed to have emigrated thence.

ఒడ్డోలగము oḍḍólagamu, *s.* A great assembly. 2. Pomp, state. 3. Triumph.

ఒత్తిగిలు, ఒత్తిగిల్లు ottigilu, ottigillu, *v. n.* To lie on one's side.

ఒత్తిలు ottilu, *v. n.* To go aside; to give way.

ఒత్తు ottu, *s.* The aspiration of a letter. 2. Closeness of texture. 3. Thickness.

ఒత్తు ottu, *v. n.* To give way, or step aside. *v. a.* To aspirate a letter. 2. To press or squeeze; hence, to shampoo, or press the limbs with the hand, to excite the circulation of the blood, as is practiced in India. 3. To foment. 4. To cut, or break beetle-nut. 5. To wipe off the sweat. 6. To blow a conch. ఒత్తక్షరము ottaksharamu, An aspirated letter. ఒత్తుకొను ottukonu, To feel pain from pressure.

ఒత్తుటాకు, ఒత్తుడాకు ottutáku, ottuḍáku, *s.* The blank palmyra leaf, held under that upon which the writer writes with an iron style.

ఒత్తులు ottulu, *s. plu.* Gold bracelets, worn by children.

ఒదవు odavu, *v. n.* To be serviceable, useful, or subservient. 2. To pervade.

ఒదుగు odugu, *v. n.* To shrink aside; to step aside from fear. 2. To be of use, or convenient. 3. To assist. 4. To be at hand. *s.* Swelling, from being boiled, as rice, &c.

ఒద్ద odda, Postpos. Near; with; by; to.

ఒద్దిక oddika, *s.* Friendship, intimacy, familiarity. 2. Union. 3. Concord. 4. Reconciliation. 5. A collection of requisite articles.

ఒద్ది oddi, *adj.* Near.

ఒద్దె odde, *s.* Plenty; abundance.

ఒనగూడు onagúḍu, *v. n.* To be effected, successful, or completed. 2. To be obtained, or procured. ఒనగూర్చు onagúrtsu, *v. a.* To effect, succeed, or complete. 2. To obtain or procure.

ఒనరు onaru, *s.* Beauty. 2. Elegance. *adj.* Beautiful. 2. Fit, agreeable, acceptable. 3. Elegant.

ఒనరు onaru, *v. n.* To happen. 2. To be agreeable, or pleasant. ఒనరించు onarintsu, *v. a.* To do, to make. 2. To compose. ఒనరచేయు onarachéyu. To make fit or proper. 2. To accommodate.

ఒనర్చు onartsu, *v. a. vide* ఒనరించు onarintsu, Under. ఒనరు onaru.

ఒప్పందము oppandamu, *s.* A contract. 2. A convention, or agreement. ఒప్పందముచేయు oppandamu chéyu, To enter into a contract. 2. To close a bargain.

ఒప్పగించు oppagintsu, *v. a. vide* అప్పగించు appagintsu.

ఒప్పగింత oppaginta, *s. vide* అప్పగింత appaginta, Under. అప్పగించు appagintsu.

ఒప్పాచారము oppácháramu, *s.* Agreement.

ఒప్పు oppu, *s.* Fitness. 2. Dexterity, cleverness. 3. Beauty, elegance

ఒప్పు oppu, *adj.* Fit. 2. Dexterous. 3. Beautiful; handsome.

ఒప్పు oppu, *v. n.* To be fit, or proper. 2. To consent, or agree. ఒప్పించు oppintsu, *v. Caus.* To cause to consent; to prevail upon. *v. a.* To assign, or make over to another.

ఒప్పుకొను oppukonu, *v.* comp. To confess, or own; to admit, or acknowledge. 2. To consent, or comply with. 3. To accept.

ఒప్పిదము oppidamu, *s.* Consent, compliance.

ఒప్పులు oppulu, *s. pl.* An elegant species of the areca, or beetle-nut tree.

ఒబ్బట్లు obbaṭlu, *s. plu.* Sweets cake made of flour, jaggory, split-pulse, and cardamoms.

ఒబ్బిడి obbidi, *s.* The treading out of grain, by means of cattle; thrashing. *adj.* Complete; finished. 2. Ready.

ఒమ్ము ommu, *adj.* Thick, big. *v. n.* To agree with one's health, as. ఈభూమినాకుఒమ్మలేదు íbhúmináku-ommalédu, This country does not agree with me. ఒమ్మియుండు ommiyundu, To be salubrious. ఒమ్మివచ్చు ommivatstsu, To be prosperous.

ఒయారము oyáramu, *s* Beauty. 2. Haughtiness, pride. 3. Affectation, coquetry, foppery.

ఒయారి oyári, *s.* A haughty person. 2. A coquette, a fop.

ఒయారి oyári, *adj.* Haughty. 2. Affected. ఒయారకత్తె oyárakatte, A coquette. ఒయారకాడు oyárakáḍu. A fop. ఒయారపుమాటలు oyárapumáṭalu, Boasting expressions.

ఒయ్యన oyyana, *adv.* Slowly.

ఒరగడుగు oragaḍugu, *s.* Water, in which rice is the second time washed.

ఒరగు oragu, *v. n.* To fall. 2. To incline, or lean upon; to be bent.

ఒరయు, ఒఱయు orayu, orrayu, *v. a.* To rub; to move one body upon

another. 2. To try metal, by a touch-stone.

ఒర ora, *s*, Rubbing. 2. Trying metal by a touch-stone. ఒరుసుకొని, ఒరుసుకపోవు orusukoni, orusukapóvu, To touch lightly ; to graze.

ఒరుడు orudu, *s*. A stranger

ఒరుము orumu, *v. n.* To be mixed ; to be united. 2. To meet together.

ఒరిమిక orimika, *s*. Union ; friendship ; being on good terms together.

ఒఱ orra, *s*. Touching, rubbing. 2. A scabbard ; a sheath, or case, for any thing.

ఒఱకటము, ఒఱకాటము, ఒఱగడ్డము orrakatamu, orrakáṭamu, orragaḍḍamu, *s* Unevenness, inequality, craggedness ; usually applied to inequalities in the surface of a country.

ఒరగల్లు oragallu, *s*. A touch stone.

ఒఱుగు orrugu, *v. n.* To prostrate one's self. 2. *vide* ఒరగు oragu.

ఒఱుగుబిల్ల orrugubilla, *s*. A semicircular pillow.

ఒఱపు orrapu, *s*. The act of rubbing, *vide* ఒరయు orayu, 2. Beauty. *adj*. Handsome, beautiful.

ఒఱలు orralu, *v. n.* To lament ; to grieve ; to be sorrowful. 2. To croak ; to complain without reason. 3. To chatter, or talk without any object.

ఒఱవ, ఒఱి orrava, orri, *adj*. Crooked ; curved ; bent. ఒఱిబీజము orribíjamu, A swelled testicle.

ఒఱియిక orriyika, *s*. Rubbing.

ఒఱ్ఱు orru, *s*. Abundance. 2 Excess.

ఒఱ్ఱె orre, *s*. A heap of grain in the straw. 2. An opening or crack in the ground, from excessive heat, or false soil.

ఒఱ్ఱె orre, *s*. A mischievous rogue ; a blackguard; a rascal. *adj*. Blackguard; as. ఒఱ్ఱెకూత orrekúta, Blackguard conversation.

ఒలయు olayu, *v. n.* To be fit, or proper.

ఒలిక oliki, *s*. A funeral pile and corpse, burnt to ashes.

ఒలుకు oluku, *v. n.* To be dropped or spilled, from being over-full.

ఒలకపోయు olakapóyu, *v. a.* To spill, or let fall.

ఒలుచు olutsu, *v. a.* To peel, or pare off ; to flay.

ఒల్లక ollaka, *adv*. Without consenting. This is the negative verbal participle of the defective verb ఒల్లు ollu, to consent.

ఒల్లబోవు ollabóvu, *v. n.* To grow pale, or change colour.

ఒల్లమి ollami, *s.* The not consenting.

ఒల్లె olle, *s.* A child's garment.

ఒల్లెవాటు ollevátu, *s.* An upper garment, placed round the neck, and thence gracefully arranged.

ఒళవు oḷavu, *s.* Secrets of state. 2. State of affairs. 3. The neck of a stringed instrument.

ఒఱుకు oṟuku, *s.* A crime or fault. 2. A lawsuit.

ఒళ్లు oḷḷu, *s.* The body.

ఒసగు osagu, *v. a.* To give; to present; to bestow.

ఒసపరి, ఒసపరితనము osapari, osaparitanamu, *s.* Agreeableness, prettiness.

ఓ

ఓ ó The fourteenth letter in the Telugu alphabet, which, prefixed to all vocatives, corresponds with the English interjection oh; as, ఓరామా órámá, Oh Rama! ఓతల్లి ótalli, Oh mother!. The connected form of this vowel (ో) (ó) affixed to the last word of a sentence, or to a single word alone, denotes ignorance or doubt; as నివోవాడో nívóvádó, I know not whether it was you, or he. When it is added to the conditional form of the verb ending in తే té, the drutuprukrutika affix న్ n, intervenes, and ో nó, then represents the English phrases but if, on the contrary; as, వర్షము కురియకపోతే జనులు నశింతురు వర్షముకురిస్తేనో జనులు సుఖపడుదురు varshamu kuriyakapóté janulunaśinturu varshamukuristénó janulu sukhapaḍuduru, If it does not rain, the people will suffer severely, but if it rains, they will be happy.

ఓకచెట్టు ókachettu, *s.* A small tree, bearing an acid fruit. Carissa Carondas. ఓకాయపచ్చడి ókakáyapa tstsaḍi, A sort of pap, composed of tamarind-juice, mustard, and the fruit of this tree.

ఓకరించు ókarintsu, *v. n.* To retch; to feel inclined to vomit. ఓకర-ఓకరింత, ఓకరింత ókara-ókarinta, ókalinta, *s.* A retching to vomit; nausea.

ఓగాత్యము ógátyamu, *s.* Annoyance or vexation, at expressions of an unpropitious kind. *adj.* Unlucky.

ఓగిరము ógiramu, *s.* Food. 2. Boiled rice.

ఓగు ógu, *s.* Evil; misfortune.

ఓజ ódza, *s.* A row, line, or range.

ఓటమి, ఓటము ótami, ótamu, *s.* Defeat, rout.

ఓటూఱు óṭárru, *v. n.* To be split; to be broken into fragments.

ఓటు óṭu, *s.* Defeat. ఓటుపడు óṭupaḍu, *v. n.* To be defeated. 2. To stand motionless, from fear, &c.

ఓడ óḍa. *s.* A ship, a vessel. ఓడకొడికంబము óḍakoḍikambamu, A main mast. ఓడరేవు óḍarévu, The sea-shore, or beach.

ఓడు óḍu, *v. n.* To lose, to be defeated. 2. To be afraid. 3. To drop, or trickle out. *s.* Want of success, defeat. 2. A crack, chink, or hole.

ఓడించు óḍintsu, *v. a.* To defeat, to overcome.

ఓడిగించు óḍigintsu, *v. a.* To pour out all the liquid in a vessel, by turning the mouth downwards.

ఓడుబిళ్లలు óḍubiḷḷalu, *s. plu.* Tiles.

ఓఢ్రులు óḍhrulu, *s. plu.* The people of Orissa.

ఓత్వము ótwamu, *s.* The connected form of ఓ ó, viz. ో ó.

ఓదము ódamu, *s.* A pit, for catching elephants.

ఓదర్చు, ఓదార్చు ódartsu, ódártsu, *v. a.* To comfort; to console; to condole with.

ఓదె óde, *s.* A small heap into which grain is thrown, as it is cut with the sickle. ఓదెకొంగ ódekonga, A kind of crane, which frequents the fields at harvest-time.

ఓపు ópu, *v. n.* To be able; to possess the power of doing. ఓపిక ópika, Abstract noun. Ability, activity, diligence, assiduity. 2. Patience. ఓపమి ópami, negative noun. Inability, indolence, laziness. ఓపలేనివాడు ópalénivádu, A helpless, sick, or impotent man.

ఓమము ómamu, *s.* The seed of Bishop's-weed. Sison Ammi.

ఓము ómu, *v. a.* To preserve, to cherish.

ఓయి óyi, *interj.* O! This particle is often prefixed to the vocative case, or used in other instances, when we address persons of equal rank.

ఓర óra, *s.* The side, edge, end, or border. 2. The bank of a river.

ఓరణము óraṇamu, *s.* A hawk; a falcon.

ఓరసిలు, ఓరసిల్లు órasilu, órasillu, *v. n.* To move aside.

ఓరి óri, *interj.* O! This particle is often prefixed to the vocative, or used in other instances, when we address, or call, a person of inferior rank.

ఓరు óru, *s.* Sound, noise. 2. The red painting upon the lower part of the walls of a native house, used during festivals or other auspicious ceremonies, as a decoration to the dwelling.

ఓరుచు órutsu, *v. a.* To conquer, to vanquish. 2. To suffer, endure, or bear. 3. To take patiently. 4. To pardon. 5. To be free from envy.

ఓరుచుకొను órutsukonu, *v.* Comp. To conquer or control one's own passions. 2. To suffer, or bear. 3. To be patient. ఓరుపు órupu, Abstract noun. Endurance, tolerance, patience.

ఓరెము óremu, *s.* Boiled rice.

ఓర్చు órtsu, *v. a. vide* ఓరుచు órutsu.

ఓర్త órta, *s.* One woman. 2. Another female.

ఓర్పరి órpari, *s.* A patient person.

ఓర్పు órpu, *vide* ఓరుపు órupu, Under ఒరుచు órutsu.

ఓలగము ólagamu, *s.* An assembly; a meeting.

ఓలము ólamu, *s.* Shelter; cover. ఓలమానగొను ólamásagonu, *v. n. lit.* To desire shelter. To be defeated; to retire.

ఓలలాడు ólaláḍu. *v. n.* To play, or sport, in water.

ఓలి óli, *s.* A marriage, portion, or dowry; the peculiar property of a woman, given to her, at her marriage, by her father-in-law, or other relations. 2. A range or row.

ఓవరి óvari, *s.* Civility, politeness, respect. 2. A place of cohabitation. 3. A bush.

ఓసరించు ósarintsu, *v. n.* To move aside.

ఓసరిల ósarila, *adv.* Aside.

ఓసి ósi, *interj.* O! This particle is prefixed to the vocative case, or is used in other instances, when we address or call females inferior to one's-self, among whom a wife is always included by the Hindoos.

ఓహటించు óhaṭintsu, *v. n.* To retreat, retire, or go backwards.

ఓహరిసాహరి óharisáhari, *adv.* In confusion, or disorder. This is applied chiefly to the state of an army, when defeated.

ఓహొయి óhóyi, *interj.* Hola! ho!

ఓహొహొ óhóhó, *interj.* Denoting wonder.

ఔ

ఔ au, The fifteenth letter, and last vowel of the Telugu alphabet.

ఔచిత్యము auchityamu, *s.* Propriety; aptness; fitness. 2. The context. 3. Circumstances of time, or place.

ఔదుగరాత్సు audugarratsu, *vide* అవుడు avuḍu,

ఔదల audala, *adv.* On the head.

ఔర aura, *interj.* O! This particle is prefixed to the vocative case,

or is used on other occasions, in calling a person of very low degree; it is occasionally an interjection denoting wonder, or praise.

ఔషధము aushadhamu, *s.* Medicine; any remedy, drug, herb, or mineral, used for the cure of disease.

క

క ka, The sixteenth letter, and first consonant, in the Telugu alphabet.

కంకటము kankaṭamu, *s.* A cuirass. 2. Armour; mail.

కంకటి kankaṭi, *s.* A bedstead.

కంకణము kankaṇamu, *s.* A bracelet, or ornament for the wrist. 2. A consecrated string tied round the wrist, at the commencement of a marriage &c. కంకణగ్రహణము kankaṇagrahaṇamu, A central eclipse.

కంకపత్రము kankapatramu, *s.* An arrow.

కంకము kankamu, *s.* The lotus. 2. A heron.

కంకర kankara, *s.* Gravel.

కంకరగాడిద kankaragáḍide, *s.* A mule.

కంకాళము kankálamu, *s.* A skeleton.

కంకి kanki, *s.* An ear, or head of corn.

కంకు kanku, *v. a.* To scold; to abuse.

కంఖాణము kankháṇamu, *s.* A horse.

కంగుణి kanguṇi, *s.* One particle of the grain termed Panicum Italicum.

కంగులు kangulu, *s. plu.* The grain above-mentioned.

కంచము kantsamu, *s.* A small metal plate, turned up at the rim, out of which the Hindoos usually eat their victuals.

కంచరగాడిద kantsaragáḍide, *s. vide* కంకరగాడిద kankaragáḍide.

కంచు kantsu, *s.* Any amalgam of zinc and copper; queen's metal; bell-metal. కంచరవాడు, కంచలవాడు kantsaravádu, kantsalavádu, A brazier; a copper-smith.

కంచుకము kantsukamu, *s.* A sort of short bodice, or tight jacket, worn by Hindoo females, to confine the breasts. 2. A man's jacket. 3. A serpent's skin. 4. Armour, mail.

కంచె kanche, *s.* A hedge. 2. Waste or fallow ground.

కంచెల kanchela, *s.* A tight jacket, confining the breasts, worn by Hindoo women.

కంటకము kaṇṭakamu, *s.* A thorn. 2. Hatred; detestation. 3. Severity. 4. The erection of the hair upon the body. కంటకుడు kaṇṭakuḍu, A man hated, detested, or abhorred. కంటగించు kaṇṭagintsu, To hate, or detest.

కంఠసరి kanṭasari, *s.* A necklace.

కంఠాళము kanṭáḷamu, *s.* A pack-saddle, placed on a bullock, or horse, in which a Hindoo carries his baggage on a journey. 2. A load of cotton.

కంటు kanṭu, *s.* Antipathy; aversion; hatred. కంటుపెట్టు kanṭupeṭṭu, To have an antipathy towards another.

కంటె kanṭe, *adv.* Than, the adverb of comparison, as వానికంటె váni-kanṭe, than him. For the derivation of this word, *vide* కన్న kanna.

కంటె kanṭe, *s.* A thin narrow plate of solid gold, or silver, bent so as to fit the neck, and worn as a necklace by Hindoo women, or children.

కంట్లము kanṭlamu, *s. vide* కంటాళము kanṭáḷamu.

కంఠము kanṭhamu, *s.* The throat. కంఠపాఠముచేయు kanṭhapáṭhamu-chéyu, *lit.* To make the lesson by the throat. To get by heart.

కండ kanḍa, *s.* Flesh; a piece of flesh. 2. The solid or fleshy part of a mangoe, peach, &c. or of the cucumber, as distinguished from the skin, and stone, or seed. This word is not applicable to the soft pulp of oranges, &c. కండపెట్టు kanḍapeṭṭu, To grow fat. కండకావరము kanḍakávaramu, Pride, from superior strength, or stoutness.

కండచక్కెర kanḍatsakkera, *s.* Sugar-candy.

కండనము kanḍanamu, *s.* Bran.

కండువా kanḍuvá, *s.* The cloth which the Hindoos usually wear over the upper part of the body, or occasionally tied round the waist.

కండువావాడలములు kanḍuvávádúlamulu, *s.* The cross beams, supporting at the bottom those which form a shelving roof.

కండువు, కండూతి kanḍuvu, kanḍúti, *s.* An itching. 2. The itch.

కండె kanḍe, *s.* The ear or head of the grain termed mokka jonnalu. 2. A ball of thread.

కంద్రావి kanḍrávi, *s.* A melancholy event; a tragical catastrophe. *adj.* Sad, melancholy, tragic.

కండ్లు kanḍlu, *s. plu.* The plural of the irregular noun. కన్ను kannu, the eye. Eyes. కండ్లకలక kanḍlaka-laka, *s.* Ophthalmia. కండ్లకప్పుకొను kanḍlakappukonu, *v. a. lit.* To cover with the eyes. To receive or treat one with great kindness, or affection. కండ్లబడు kanḍlabaḍu, *v. n.* To appear; to be discovered.

కంత kanta, *s.* A hole, cleft, or opening. 2. A present given by the bridegroom to the bride, on the fourth night of the marriage-ceremony. 3. A present bestowed on a daughter by her parents, during the nuptial or other auspicious ceremonies.

కంతి kanti, *s.* A wen or excrescence.

కంతుడు kantuḍu, *s.* The Hindoo Cupid, or god of love.

కంద kanda, *s.* A bulbous root of any kind. 2. The root termed Tacca pinnatifida.

కందము kandamu, *s. vide* కంద kanda.

కందర్పుడు kandarpuḍu, *s.* Kama, the Hindoo god of love; because he inflames even the first of gods.

కందళము kandaḷamu, *s.* A sort of quilt, placed under a bullock-saddle.

కందాయము kandáyamu, *s.* A space of four months.

కంది kandi, *s.* A crop of the pulse termed Doll, or pigeon pea, Citysus cajan.

కందిరీక kandiríga, *s.* A bee; because it stings.

కందు kandu, *s.* An infant. 2. Sugar of a light colour. *adj.* Black. 2. Being red or inflamed. కందువెండి kanduvenḍi, Impure silver.

కందు kandu, *v. n.* To be scorched, or burnt, by the sun, or by fire. 2. To become red, or be inflamed, by a blow.

కందుకము kandukamu, *s.* A ball to play with.

కందుడు kanduḍu, *s.* Kumáraswámi son of Siva, and the Mars of the Hindoos. 2. Kama, the god of love.

కందులు kandulu, *s.* The pulse produced by the crop termed కంది kandi, q. v.

కందువ kanduva, *s.* A hint or token. 2. Address, finesse, trick, artifice. *adj.* Specious, artful.

కందువు kanduvu, *s.* An iron-plate, used as a cooking utensil, for baking cakes, &c.

కందెన kandena, *s.* Grease, or oil, used in greasing wheels.

కందీరీక kandiríga, *s. vide* కందిరీక kandiríga.

కంప kampa, *s.* Dried brambles, thorns, or bushes. కంపకోట kampakóṭa, A hedge of such brambles, round a fort, or city. కంపగోడ kampagóḍa, A hedge of dried brambles. కంప తొడుగు, కంపతొడువు kampatoḍugu, kampatoḍuvu, *s.* A large bundle of dried brambles, drawn by a pair of yoked bullocks.

కంపము kampamu, *s.* A trembling, shaking, agitation, or tremor.

కంపింపు kampintsu, *v. n.* To tremble, or shake; to be agitated; to have a tremulous motion.

కంపితము kampitamu, *adj.* Trembling, shaking. కంపనము kampanamu, *s.* A trembling, moving, or shaking; a tremulous motion. *adj.* Trembling, shaking. భూకంపము bhúkampamu, An earthquake.

కంపు kampu, *s.* A smell of any kind. 2. Fragrance. 3. A stink or bad smell. It is generally used in this last sense. *adj.* Stinking.

కంపుగొట్టు kampugoṭṭu, *v n.* To stink.

కంపుతుమ్మచెట్టు kamputummacheṭṭu, *s.* A fetid mimosa tree.

కంబము kambamu, *s.* A post, pillar, or column.

కంబళము kambaḷamu, *s.* A blanket; termed by Europeans in India a cumbly. The Indian blankets are usually of a dark colour.

కంబళి kambaḷi, *s. vide* కంబళము, రత్న కంబళి kambaḷamu. ratnakambaḷi, *lit.* An ornamented blanket. A carpet.

కంబి kambi, *s.* Wire, 2. The lines, or border, at the ends of a Hindoo's cloth.

కంబెచ్చు kambetstsu, *s.* A plate, with holes, used as an instrument for drawing wire.

కంబులు kambulu, *s.* The grain termed Holcus spicatus, and in Hindustani Bajra.

కంభము kambhamu, *s. vide* కంబము kambamu.

కండ్లకలక kaṇḍlakalaka, *s. vide* కండ్లకల క kaṇḍlakalaka, Under కండ్లు kaṇḍlu.

కండ్లు kaṇḍlu, *s. vide* కండ్లు kaṇḍlu.

కంసాలవాడు, కంసాలి kamsálavádu, kamsáli, *s.* A gold or silver smith; a worker in the precious metals.

కక్క kakka, *s.* A father.

కక్కర kakkara, *s.* The Numidian crane.

కక్కసము kakkasamu, *s.* Harshness. 2. Dunning a person for a debt due. కక్కసములాడు kakkasamuláḍu, To speak harshly. కక్కసపడు kakkasapaḍu, To be harsh. 2. To be very importunate for money due.

కక్కసింపు kakkasintsu, *v. a,* To use harsh, or cruel expressions. 2. To dun for debt.

కక్కు kakku, *s.* The teeth of a file, or saw; the rough part of a millstone. 2. Vomiting. 3. The thing vomited. *v. a,* To vomit. కక్కుపెట్టు kakkupeṭṭu, To sharpen the

teeth of a file &c. కక్కువేయు kakkuvéyu, To cut or make rough, a mill-stone, by indenting it. కళ్లెపు కక్కులు kallepukakkulu, The bit of a bridle.

కక్కించు kakkintsu, *v. Caus.* To cause to vomit. 2. To make another regorge, or give back. కక్కుడు kakkuḍu, Vomiting. కక్కుడెవులు kakku devulu, The vomiting disease. This is a name which the Hindoos give to the vomiting produced in children by hiccough, and among grown up persons from bile, or other causes.

కక్కుఱిటి, కక్కూఱిటి kakkurriti, kakkúrriti, *s.* Precipitance. 2. Importunity. 3. Want, indigence. 4. Indolence.

కక్కెర kakkera, *s. vide* కక్కర kakkara.

కగ్గము kaggamu, *s.* A sword ; a scymetar.

కచేరి kachéri, *s.* A cutchery, or public office, for the transaction of business. 2. The bride, or bridegroom, or both, sitting in state, with dancers amusing them.

కచ్చ kachcha, *s.* The end of the lower garment, which, after the cloth is tied round the body, passes between the legs, and is tucked up behind, into the waist-band.

కచ్చడము katstsaḍamu, *s.* The act of moving the pieces, in the Hindoo game termed Sogataloo, in some degree resembling back-gammon. 2. A bullock cart. 3. *vide* కచ్చ katstsa.

కచ్చింపు kachchimpu, *s. vide* కచ్చడము katstsaḍamu, No.

కచ్చిక kachchika, *s.* A burnt cake of dried dung.

కచ్చు katstsu, *v. a.* To move the pieces, in the Hindoo game termed Sogataloo.

కచ్చులు katstsulu, *s. plu.* Splendour ; glittering. 2. Lies ; frivolous excuses.

కచ్చె kachche, *s.* A dispute, quarrel, noise, or disturbance.

కచ్ఛము kachchhamu, *adj.* Contiguous to water ; watery. *s.* The hem of a garment.

కజ్జాయము kajjáyamu, *s.* A sweet-cake, fried in ghee.

కటకటా kaṭakaṭā, *interj.* Expressive of sorrow, or grief. Alas! alas! కటకటంబడు kaṭakaṭambaḍu, To grieve, or lament.

కటకటాకమ్ములు, కటకటాలు kaṭakaṭākammulu, kaṭakaṭālu, *s. pl.* A low-railing, about two feet high, generally found in the verandas or halls of Mohammedans, and used

as the back of a couch, of which the seat is the ground.

కటకము kaṭakamu, *s.* The town or province of Cuttack. 2. A bracelet.

కటా kaṭá, *interj. vide* కటకటా kaṭakaṭá.

కటారి kaṭári, *s.* A dagger, with a handle which runs up the arm, on each side, when it is seized by the hand.

కటాక్షము kaṭákshamu, *s.* A glance or side look. 2. Favor, regard, compassion, kindness. 3. Protection. In Telugu it is used chiefly in its second meaning.

కటాక్షించు kaṭákshintsu, *v. a.* To favor, or regard.

కటి kaṭi, *s.* The hip or buttock. కటి సూత్రము kaṭisútramu, *s.* The small string tied round a Hindoo's waist, whence is suspended the bit of cloth which covers the privities.

కటిక kaṭika, *adj.* Mere, quite, entire, total. 2. Cruel, horrid. కటికచీకటి kaṭikachíkaṭi, Total darkness. కటిక మొకము kaṭikamekamu, The rhinoceros.

కటికవాడు kaṭikavádu, *s.* An attendant or watchman over the apartments of the king's women. 2. A butcher.

కటికి kaṭiki, *s. vide* కటిక kaṭika.

కటుమర్లు kaṭumarlu, *s. pl.* The cheek bones.

కటువు kaṭuvu. *s.* A pungent taste. 2. Solidity, hardness. *adj.* Pungent. 2. Solid, hard.

కటువు kaṭuvu, *s.* A bier.

కట్ట kaṭṭa, *s.* A bundle. 2. A bank, or shore. 3. A dam, or embankment. కట్టగట్టు kaṭṭagaṭṭu, To tie a bundle; to pack up. 2. To dam or embank. కట్టతెగగొట్టు kaṭṭategagoṭṭu, To break an embankment. కట్టతెగు kaṭṭategu, An embankment or dam, to be broken. కట్టవేయు kaṭṭavéyu, To raise, or throw up, an embankment.

కట్ట, కట్టా kaṭṭa, kaṭṭá, *interj. vide* కటకటా kaṭakaṭá, *s.* A kuttah, or custom house, for the levy of duties.

కట్టకడ kaṭṭakaḍa, *adv.* At the farthest point; at the very end.

కట్టడ kaṭṭaḍa, *s.* An order, or command. 2. A law, rule, or ordinance; a precept. 3. A custom. కట్టడచేయు kaṭṭaḍachéyu, To give an order. 2. To make an enactment; to establish a law.

కట్టాణిగుండ్లు kaṭṭáṇigundlu, *s.* A necklace of small gold beads.

కట్టడి kattaḍi, *adj.* Cruel, hard-hearted, unfeeling. 2. Inflexible.

కట్టు kattu, *s.* A tie, or bond. 2. A knot or bandage. 3. A rule, regulation, or law. 4. A system. 5. A plot. 6. Prohibition. 7. Prevention, or restraint. 8. A charm, or enchantment. 9. A ferrule, or any ornament, on a stick. 10. The water in which any sort of pulse is boiled.

కట్టు kattu, *v. a.* To tie, bind, or connect. 2. To affix, or attach. 3. To build, erect, or construct. 4. To be with young as applied to cattle only. 5. To charm, or fascinate. 6. To fly in an inauspicious manner.

కట్టుకొను kattukonu, *v.* Comp. To tie, or bind, round one's own body. 2. To do, or commit, an action. 3. To embrace. 4. To marry. 5. To conquer.

కట్టించు kattintsu, *v. Caus.* To cause to tie, or bind. 2. To cause to build.

కట్టడము kaṭṭaḍamu, *s.* An edifice, or building.

కట్టుబాటుచేయు kattubāṭuchéyu, *v. a.* To lay down a system. 2. To establish a law. కట్టుకొంగు kaṭṭukongu, That part of a female Hindoo's garment, which she ties round her waist.

కట్టుబడి kaṭṭubaḍi, *adj. lit.* Having fallen into a bond. Tied, fixed, permanent, invariable. This is a revenue term, usually applied to lands on which a fixed, invariable, and favorable rent is assessed; and which have commonly been granted, on that tenure, or to peons, liable to be called out occasionally for the service.

కట్టె kaṭṭe, *s.* A stick, or staff. 2. A piece of wood. 3. Firewood.

కట్నము kaṭnamu, *s.* A building, or edifice. 2. Presents given by relations to each other, during the celebration of a marriage, &c. 3. Presents formerly given by zemindars and others, to the governor of a province. 4. A reward, or recompense.

కట్లగుదియ kaṭlagudiya, *s.* A club, or cudgel, bound with iron rings, at intervals.

కట్లదండ kaṭladanḍa, *s.* A necklace of alternate gold and black beads, strung in four or five rows.

కట్లపురుగు kaṭlapurugu, *s.* A dangerous snake striped with black.

కట్లి katlí; *s.* That species of litter, which is generally termed a Dooly.

కట్లతీగ kaṭlatíge, *s.* A plant. Cissampelos hexandra.

కట్లెలు kaṭlelu, *s. plu.* Weights. This is generally applicable to those with which the precious metals are weighed.

కఠారి kaṭhári, *s. vide* కటారి kaṭári.

కఠినము kaṭhinamu, *adj.* Hard, firm, solid. 2. Difficult. 3. Severe, cruel, inflexible, rigid, untractable.

